# ఉమ్మడి వరంగల్ తరంగాలు

హనుమకొండ - వరంగల్ - జనగామ - మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే....

2

## చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి
# అండగా నిలవాలి

-చేనేత కార్మికులు వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవాలి...
-చేనేత పరిశ్రమ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి...
-జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..

**తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో :**జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉత్సాహంగా, అంకితభావం తో జరుపుకోవడమే కాకుండా చేనేత వస్త్రాలు కొనుగోలు ద్వారా నేత కార్మికులకు అండగా నిలవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ చేనేత కార్మికులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ స్థానిక కాళోజీ సెంటర్ నుండి జిల్లా పరిషత్తు కార్యాలయం వరకు కొనసాగింది.అనంతరం జిల్లా పరిషత్తు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాల్ ను సందర్శించి వస్త్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా




పరిశీలించారు.అనంతరం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో చేనేత కార్మికులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం స్ఫూర్తితో నేతదారులను

2

## వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల
# జర్నలిస్టుల సంఘం ఏర్పాటు



### కమిటీ కన్వీనర్‌గా అలువాల సదాశివుడు
### మన హక్కులకై మనం సమిష్టిగా పోరాడుదాం

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**వివిధ తెలుగు దినపత్రికలలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు సమిష్టిగా నూతన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసి దానికి అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా అలువాల సదాశివుడు, కో కన్వీనర్లుగా కొత్త రమేష్, బజ్జూరి ప్రభాకర్,

2

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



2

## కలెక్టర్ ప్రశంస పొందిన ఆదర్శ పాఠశాల విద్యార్థిని
# ముడిక శిరిష



**తరంగాలు ప్రతినిధి /జఫర్గడ్:**

జఫర్గడ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని ముడిక శిరిష జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా ప్రశంసలు అందుకుంది.జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయిలో చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు,కలెక్టర్ మెజిస్ట్రేట్ జనగామ జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో జఫర్గడ్ మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న ముడిక శిరీష ప్రథమ బహుమతి గెలుచుకుంది.ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషాచేతుల మీదుగా మెమొంటో, ప్రశంసలు స్వీకరించింది. ఈ సందర్భంగా జఫర్గడ్ వంటి మారుమూల గ్రామం నుండి వచ్చిన విద్యార్థిని శిరీష ప్రథమ బహుమతి స్వీకరించడం చాలా గర్వకారణమని అభినందించారు.పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ

## ఆహార భద్రత చట్టం
# పటిష్టంగా అమలు చేయాలి

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్

**తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో:** ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.బుధ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, మౌకుంట్ల భారతి, రంగినేని శారద, బి.జ్యోతి లతో కలిసి అధికారులతో ఆహారభద్రతపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా జిల్లాలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలను,తనిఖీచేశామన్నారు.పేదలు, విద్యార్థులు ,గర్భిణులకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు అందాలని ఛైర్మన్ గోలి శ్రీనివాస్ తెలిపారు.అంగన్‌వాడీ వ్యవస్థ మరింత




2

# చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి కార్మికులకు అండగా నిలవాలి

(మొదటి తరువాయి) ప్రోత్సహించాలని,చేనేత పరిశ్రమ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని స్థానిక చేనేత కార్మికులు, చేతివృత్తులదారులు ఆర్థికంగా బల్పడేందుకు ఉత్పత్తులను విరివిగా కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.చేనేత వస్త్రాలు ఎంతో సౌకర్యవంతంగా ఉండటంతో పాటు, పొల్యూషన్ ఫ్రీగా ఉంటాయన్నారు.చేనేత సొసైటీలు బలోపేతంతో నేతదారుల ఆర్థిక లబ్ధికి దోహద పడుతుందన్నారు.చేనేత కార్మికులు వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవాలన్నారు.ఈ సందర్భంగా చేనేత వస్త్ర ఉపయోగంపై జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ





చేయించారు.కొండ లక్ష్మణ్ బాపూజి రాష్ట్ర స్థాయి అవార్డు కు జిల్లా నుండి ఎంపికైన ఆడెపు శ్రీనివాస్,సదానందం కొత్తవాడ నుంచి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు.వరంగల్ జిల్లా ఎంపికైన 30 మంది స్కిల్ డెవలప్డ్ వీవర్స్‌కు కలెక్టర్ సన్మానించారు.జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు చేనేత పరిశ్రమ పనిముట్లు, వాటి ఉపయోగం పై వివరించిన తీరును కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి,డిఆర్డిఓ కౌసల్య దేవి,ఎడి హైండ్లుం రాఘవరావు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు



(మొదటి తరువాయి) కర్పనస్వామి చిన్నబాబు, మైదం వెంకన్న, ఈద శ్రీనాథ్, బాదావత్ బాలాజీ, ఈర్ల సురేందర్, మేరుగు ఆశోక్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగ్‌ల పట్ల ఎదుర్కొంటున్న సమస్యలపై కులంకుశంగా చర్చించారు. అదే విదంగా తెలుగు దినపత్రికల జర్నలిస్టుల హక్కుల సాధనకై సమిష్టిగా పోరాడాలని విమర్శలు ప్రతి విమర్శలతో కాలయాపన చేయకుండా కలిసికట్టుగా ఉండాలని ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరు కోసం అధికార పార్టీ నేతలను, ప్రభుత్వ పాలన యంత్రాంగాన్ని కలిసి పరిష్కరించేందుకు కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో వి.రాంచందర్, బి.శ్రీనివాస్, ఎం.రాజేంద్రప్రసాద్, బి.వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాస్, కె.రమేష్, టి.నరేష్, ఆర్.ఉపేందర్, ఎండి.జాఫర్, పి.వేణు, కె.భరత్,, బి.కిరణ్, నరేష్, పి.నర్సయ్య తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలి

(మొదటి తరువాయి)

మెరుగుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల,విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం సక్రమంగా మెను ప్రకారం నాణ్యంగా పౌష్టిక ఆహారం అందేలా చూడాలన్నారు. సరైన ఆహారాన్ని అందించకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చున్నారు. నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, విధిగా మెనూ ను అమలు చేయాలన్నారు.కేజీబీవీలో విద్యార్థుల ఎత్తుకు అనుగుణంగా బరువు లేకపోవడం గమనించడం జరిగిందని, అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలు రక్తహీనత ఉన్నట్లు గమనించామని, వారికి పౌష్టికమైన ఆహారం అందించాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల్లో అందిస్తున్న పౌష్టికాహా రం వసతిగృహాల్లో ఆహార పదార్థాలు సక్రమంగా అమలు చేయాలని, తద్వారా రాష్ట్రానికి మంచిపేరు తీసుకు రావాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల న్నారు. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో ఆహారం అందించడం లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.



వృద్ధులకు బయోమెట్రిక్ లో వేలు ముద్ర పడకపోవడం వల్ల రేషన్ షాప్ నుండి బియ్యం తీసుకోలేక పోతున్నామని కమిషన్ దృష్టికి రాగా, పై అధికారుల దృష్టికి తీసుకోరావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.తదనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ఫుడ్ కమిషన్ క్షేత్రస్థాయి తనిఖీలలో గుర్తించిన లోటుపాట్లను సంబంధిత శాఖల అధికారులను తక్షణమే సరి చేసుకోవాలన్నారు.కేజీబివి విద్యార్థుల హాస్టల్సుకు మెను కొరకు 2017 సంవత్సరం లో నిర్ణయించిన ధరల ప్రకారం నిత్యవసర వస్తువులు మంజూరు చేస్తున్నారని, దీనిని రివైజ్ చేయాల్సిన అవసరం ఉందని కోరారు.తరువాత రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు మోహన్ మాట్లాడుతూ ఆహార భద్రత చట్టముపై ప్రభుత్వ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని అన్నారు. ఏమైనా సమస్య ఉంటే లిఖిత పూర్వకంగా జిల్లా కలెక్టర్, కమిషన్ కు పంపిస్తే మా వంతు కృషి చేస్తామని అన్నారు.ఫుడ్ కమిషన్ సభ్యురాలు రంగినేని శారద మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేసేలా అధికారులు బాధ్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇన్స్టిట్యూటిషన్ల లో,హాస్టల్స్ లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని,చౌక ధరల దుకాణంలో పంపిణీ చేస్తున్న సరకుల వివరాలు ప్రదర్శించాలని,ప్రభుత్వ వసతి గృహ పాఠశాల్లో ఆవసరమైన కిచెన్ గార్డెన్స్‌పెంచాలని కోరారు.ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి,జడ్పి సీఈవో రాంరెడ్డి, డీఎస్‌వో శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా బిసి,ఎస్సి,ఎస్టీ సంక్షేమ అధికారులు,సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

(మొదటి తరువాయి) తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో : తల్లిపాలే బిడ్డకు సురక్షితమని, తల్లికు కూడా మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.బుధవారం తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా వరంగల్లోని సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో జిల్లా సంక్షేమ శాఖ, జాతీయ ఆయుష్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోనే తల్లికి ముర్రి పాలు వస్తాయని వాటిని శిశువుకు పట్టిస్తే చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.తల్లిపాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా వరంగల్ పోస్ట్ ఆఫీసు నుండి సి కె ఏం ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ టీచర్స్, ఆశ ఆసుపత్రి సిబ్బంది డి ఆసుపత్రి చేరుకోకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సీకేఎం వరంగల్ హాస్పటల్ తల్లుల వర్డ్ సందర్శించారు. కలెక్టర్ తల్లులతో ముచ్చటిస్తూ , తల్లులందరిని “మీ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టరా అని అడిగి తెలుసుకున్నారు . సీజరియన్ ఆపరేషన్ జరిగిన తల్లు కూడా గంట లోపు పాలు పెట్టాము అని చెప్పడం తో డాక్టర్, స్టాఫ్ ను కలెక్టర్ అభినందించారు.అనతరం ఆసుపత్రిలో కలెక్టర్ చేతుల మీదుగా పుట్టిన పిల్లలకు బట్టలు అందజేస్తూ బిడ్డకి కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత కూడా చాలా అవసరమని , తల్లులు మంచి ఆహారము తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా సంఘక్షేమ అధికారి హైమవతి, జిల్లా.వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ,ప్రాజెక్టు సి డి పి ఓ విద్య సూపర్వైజర్లు బత్తిని రమాదేవి, వెంకటేశ్వరి, ఆశ, ఛాయా ,కళ్యాణి, రమా, మాధవి లావణ్య ,పద్మావతి, డిసి కార్తీక్, బిసి జోష్నా, ఏఎన్ఎం , అంగన్వాడి టీచర్లు తదితరులు

# చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కి మెమోరండం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ కు అనుగుణంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్




అభయ హస్తం కింద ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి.ఎస్సి ఉప కులాలు మాల, మాదిగ కార్పొరేషన్ కు సంవత్సరానికి 750 కోట్లు కేటాయించాలని,ప్రతి ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇల్లు నిర్మించి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని,ఎస్సీ హాస్టల్స్ పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే కేటాయించాలని,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు సంవత్సరానికి 1000 కోట్లు కేటాయించాలని తాసిల్దార్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కొండేటి బాబు,పట్టణ ఉపాధ్యక్షులు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో: కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే సూచించారు.బుధవారంహనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, పాలకవర్గం పాల్గొని స్వచ్ఛదనం - పచ్చదనం లో భాగంగా రెడ్ క్రాస్ ఆవరణలో మొక్కలు నాటారు.

అనంతరం తలసేమియా సెంటర్ ను సందర్శించి పిల్లలకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మొక్కలను అధికసంఖ్యలో నాటి వాటి సంరక్షణలో సైతం పాలుపంచుకుంటే భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగమన్నారు.తలసీమియా సెంటర్ లోని బాధితులకు ఉచిత రక్తం తో పాటు రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న రక్త కేంద్రం, జనరిక్ మందులషాపు, టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్, డిసాస్టర్ మేనేజ్మెంట్, జూనియర్, యూత్ రెడ్ క్రాస్ తో చేస్తున్న సామజిక సేవలకు గాను రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గాన్ని అభినందించారు. నేను సైతం రెడ్ క్రాస్ సొసైటీకి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్: డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, కోశాధికారి : బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, డాక్టర్ యం. శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె. కిషన్ రావు, డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంలో అందరూ భాగస్వాములు కండి

## ఏసీపి నందిరాం నాయక్



**తరంగాలు/వరంగల్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని వరంగల్ ఏసీపి నందిరాం నాయక్ అన్నారు. బుధవారం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా భద్రకాళి దేవాలయ ఆవరణలో వరంగల్ ఏసీపి నందిరాం నాయక్,మట్టెవాడ సిఐ టీ గోపి తమ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ తుమ్మ గోపి, పోలీస్ స్టేషన్ సిబ్బంది భద్రకాళి ఆలయ సూపర్డెంట్ అద్దంకి విజయ్ కుమార్,కాకతీయ మెడికల్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసిన ఘనత పద్మశాలీలది

**-చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలి...**
**-పద్మశాలి యువజన నాయకులు బొద్దుల రంజిత్ కుమార్ నేత....**

**తరంగాలు/మహబూబాబాద్:** అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసిన ఘనత పద్మశాలిలదని... అలాంటి గొప్ప చరిత్ర కలిగిన మగ్గం నేతలు తెలంగాణా రాష్ట్రంలో ప్రస్తుతం ఉపాధి లేక ఆర్ధికంగా ఇబ్బందులలో కొట్టుమిట్టాడు తున్నారని మహబూబాబాద్ జిల్లా యువజన నాయకులు బొద్దుల రంజిత్ కుమార్ నేత అన్నారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో లక్షలాది మందికి జీవనోపాధి అయిన చేనేత రంగానికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు.వ్యవసాయం తరువాత తెలంగాణలో ఎక్కువ మంది జీవనోపాధి పొందుతున్న వృత్తి చేనేత అని వారన్నారు.లక్షలాది మంది పద్మశాలిలు మగ్గం నేస్తూ జీవిస్తున్న పరిశ్రమని ప్రభుత్వం ప్రోత్సాహించాలని కోరారు.



1905 లో స్వదేశీ దుస్తులనే వేసుకోవాలని విదేశీ దుస్తులు బహిష్కరణ అనే నినాదాం తో ఉద్యమం ఏర్పడిందన్నారు.అప్పటి నుండి చేనేత వస్త్రాలకు ఆదరణ పెరిగిందని అన్నారు.ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం ప్రకటించిన ప్రభుత్వం చేనేతలను ఆదుకోవడం లేదన్నారు. ప్రజలందరు చేనేత దుస్తులను ధరించి చేనేతలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.ఆగస్టు 15,1947 కు పూర్వము, మన జాతి యావత్తు స్వాతంత్రం కాంక్షిస్తూ దానికి చిహ్నంగా స్వదేశీ వస్త్రాలనే వాడాలని తీర్మానించుకొని, అందరి భుజాలనెక్కిన మన చేనేత అనేక ఒడుదొడుకుల నడుమ ఉనికిని కాపడుకొని, అనేకుల కృషితో 2015వ సంవత్సరాన తనకంటు ఒక రోజును సాదించుకుంది. ఈ రోజున చేనేతను వృత్తిగా నమ్ముకుని మన సంస్కృతికి ఘన వారసులైన చేనేత కళాకరులని సన్మానిస్తూ మన భారతీయ ఉనికిని చాటుదాం అని ఇది ఒక కులానిదో,వృత్తికో సంబందిచిన విష యం కాదు, స్వతంత్రసమరంలొ తెగిన వేళ్ళ సాక్షిగా,ఆనాటి కళాకారుల ఆత్మగొషకు ప్రతీక అని తెలిపారు.

# సమష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం

## -వర్ధన్నపేట ఏస్ఐ రాజు...

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, యువత, సమాజంలోని అన్ని వర్గాలు సమష్టిగా కృషి చేయాలని వర్ధన్నపేట 2 ఏస్ ఐ రాజు తెలిపారు.బుధవారం ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వర్ధన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ సమాజానికి పట్టిన చీడపురుగు వంటి డ్రగ్స్‌ను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరముందన్నారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనమవుతుందన్నారు. ఈ



కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, పాఠశాల ఉపాధ్యాయుల బృందం ,తదితరులు పాల్గొన్నారు..



# పాఖాల సరస్సులో పరవళ్లు తొక్కటానికి సిద్ధమైన గంగమ్మతల్లి

**పూజలు నిర్వహించిన కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు పార్టీ శ్రేణులు**




**తరంగాలు/ ఖానాపురం:** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం పాఖాల సరస్సు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు సరస్సులోకి వరద నీరు చేరటంతో చెరువు నిండు కుండలా దర్శనమిస్తోంది.నిత్యం రెండు పంటల దాదాపు 50 వేల ఎకరాల వరి సాగుకు నీరందించే చెరువు.గత ఇరవై సంవత్సరాలనుండి వర్షాకాలంలో ఖరీఫ్ పూర్తి ఆయకట్టు పంటకు సమృద్ధిగా నీరు సరస్సులోకి నీరు 24 అడుగులకు చేరుకోగానే మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించటం ఆనవాయితీ, ఈ పరంపరలో బుధవారం పాఖాల సరస్సు వద్దకు చేరుకొని (డీసీసీ) కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సరస్సు వద్దకు చేరుకొని తోలుత కట్టపై నున్న మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి అక్కడి నుండి నేరుగా సరస్సులోని గంగమ్మతల్లి పరవళ్లు తొక్కే (మత్తడి ) ప్రాంగణానికి వెళ్లి తమ పార్టీ శ్రేణులతో కలిసి పూలు, పసుపు, కుంకుమ అర్పించి పూజలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షా కాలం ఆసన్నమైందంటే దాదాపు 50 వేల ఎకరాల రైతాంగం చూపంతా చెరువు వైపే ఉంటుంది, ఈ చెరువు నిండితేనే రెండు పంటలు సాగావుతాయని ఎదురు చూడటం ఆనవాయితీ, అదే విధంగా సరస్సులో నీరు మత్తడి పొసే దశకు చేరగానే ఆయకట్టు రైతాంగం రెండు పంటలు పండించి సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సరస్సులోని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించటం కూడా అన్నావాయితిలో భాగమే అన్నారు, అదే విధంగా నర్సంపేట నియోజకవర్గ శాసన సభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ పాఖాల సరస్సు ప్రాంతాన్ని పర్యాటాక ప్రాంతంగా అభివృద్ధి చేయటానికి విజన్ తో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ కాంగ్రేస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్, అయోధ్య నగర్ గ్రామ అధ్యక్షులు, గుండ్ల యాకయ్య, మాజీ వార్డు సభ్యులు పొనుగోటి ప్రవీణ్,ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తల్లిపాలతోనే శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం





## తల్లిపాల ముగింపు ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** ఈనెల 1నుండి ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయంతో పాటు ఏరియా ఆసుపత్రిలో వర్ధన్నపేట సిడిపిఓ డేబోరా ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు.మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల ముగింపు ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డిబోరా తల్లిపాలు ఇవ్వడం వలన తల్లులకు బిడ్డలకు కలిగే లాభాలను గురించి వివరించారు. అనంతరం సూపర్వైజర్ లలిత మాట్లాడుతూ గత వారం రోజులుగా అన్ని అంగన్వాడి కేంద్రాలలో ముర్రుపాల విశిష్టతను గురించి మరియు తల్లిపాల ప్రాముఖ్యత ను తెలుపుతూ వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లల యూనిఫాంలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రీ స్కూల్ పిల్లల కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆంగోత్ అరుణ, ప్రాజెక్టు సూపర్వైజర్లు, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అనిత, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ లోని వార్డు కౌన్సిలర్లు, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్, లోకల్ అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, చంద్రమ్మ, ప్రేమలత, రేణుక, రాజేశ్వరి, మంజుల,పద్మ లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.